**కుటుంబ సభ్యులలో మంచి సంస్కారములను జాగృతమొనరించండి, యజ్ఞీయభావనలతో కూడిన అన్నాహారములను తిని, తినిపించండి, ఇంటిలో ఆధ్యాత్మిక వాతావరణమును నెలకొల్పండి, బలివైశ్య ప్రక్రియను స్వీకరించండి.**

## వ్యక్తినిర్మాణమునకు చెందిన సమస్య:

ఉజ్జ్వలమైన భవిష్యత్తు కావాలని అందరూ కోరుకుంటారు కానీ అందుకు ఉజ్వలమైన నడవడితో కూడిన వ్యక్తి కావాలి. ఎవరి మనస్సులోను, మెదడులోను నీచమైనవి, తుచ్ఛమైనవి ఐన ఆలోచనలు నిండి యుంటాయో అట్టి వ్యక్తి ద్వారా ఉజ్వల భవిష్యత్తు యొక్క నిర్మాణమును ఆశించడము ఏవిధంగా కుదురుతుంది? మంచి మనిషి అందరికీ కావాలి కానీ అటువంటి వ్యక్తిని తయారు చేయడమెట్లాగ అన్నది సమస్య.

యుగఋషి ఆ సమస్యకు పరిష్కారము చూపించారు. ఇందుకోసము వారు వ్యక్తి నిర్మాణంతో బాటు పరివారనిర్మాణం యొక్క అవసరాన్ని కూడా తెలియచేశాడు. వారు కుటుంబాన్ని వ్యక్తినిర్మాణానికి ఒక మూసవంటి దిగాను. చరిత్ర నిర్మాణానికి ఒక ప్రయోగశాల, వ్యాయామశాలగాను, సమాజనిర్మాణానికి సక్రియమైన గట్టిపునాది వంటిదని తెలిపారు. యుగనిర్మాణమన్న దివ్యపథకాన్ని సార్థకమొనరించడానికి, స్థిరపడటానికి నిరంతర సహకారమును అందించదలచినవారు తమ తమ కుటుంబాలను యుగఋషి తెలిపిన పద్ధతుల ప్రకారం తయారుచేయాలి.

నిర్మాణ కార్యము కేవలము కోరుకుంటేనే జరగదు. దానికోసము తపించాలి. నైపుణ్యతను పెంచుకోవాలి. ప్రయోగము ప్రారంభించాలి. కుటుంబంలో అందరి మనసులమీద అంతఃకరణలపైన తెలిసీతెలియకుండానే తన ప్రభావము పడునట్టి వాతావరణాన్ని కల్పించాలి.

అటువంటి వాతావరణాన్ని ఇంట్లోను, ఇంటిలోని కుటుంబసభ్యులలోను కలిగించడానికి ఋషి ఐదు సూత్రాలు అందించారు. అవి 1. పూజామందిరంలో నమస్కార, జపతపాదులు ఆచరించడము, 2. సామూహిక ప్రార్థన, 3. కుటుంబ సభ్యులందరితో సత్సంగము, 4. నిత్యము ప్రణామమొనరించుట, అభివాదములు, 5. బలివైశ్య ప్రక్రియను పాటించుట. వీటి ఉద్దేశ్యము, స్వరూపాలు క్రింద తెలిపినట్లుగా వుంటాయి.

**1. వందన నమస్కారాలు:–** ఇంటిలో పనికివచ్చేచోట పూజ చేయడానికి వీలయిన పెద్ద లేక చిన్న స్థానాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అక్కడ గాయత్రీ మాత యొక్క చిత్రపటము గాని లేదా విధిప్రకారము పరంపరాగతంగా ఏర్పాటు చేయబడిన పూజామందిరములో గాయత్రీ మహాయంత్ర స్థాపనగానీ వుండాలి. కుటుంబ సభ్యులలో ఎవరైతే నియమిత రూపంలో ఉపాసనచేస్తారో వారు క్రమ పద్ధతిలో గాయత్రీ మంత్ర జపము తప్పకుండా చేయాలి. మంత్ర జపము లేక ఇష్టదైవ నామాన్ని జపించడము. "ఓ పరమాత్మా! మా కందరికి సద్బుద్ధిని ప్రసాదించు. ఉజ్వలభవిష్యత్తు కలిగించే మార్గములో ముందుకు నడిపించు" అని భావిస్తూ జరగాలి. కుటుంబములోని మిగిలిన సభ్యులు తమముఖ్య కార్యములను కొనసాగించుటకొరుకు వెళ్లేముందు, లేదా భోజనముచేసేముందు అక్కడ తలవంచి నమస్కరించి, తనకు, తన వారందరికీ మంచి భవిష్యత్తు కలిగించమని ప్రార్థించి వెళ్లాలి.

**2. సామూహిక ప్రార్థన:–** అందరూ కలిసి ప్రార్థన చేస్తే వారి మధ్యలో ప్రేమ పూర్వక సహకారగుణము పెరుగుతుందని, అందరూ ఒకటి కాగలరని అనుభవంగల సాధుపురుషుల సిద్ధాంతము. వీలయితే ప్రతిరోజూ సాయంకాల సమయంగాని, లేదా కనీసము వారానికి ఒక సారిగాని అందరూ కలిసి ప్రార్థన, ఆరతి, భజనలు చేయాలి. ఐదు లేక ఒక దీపం వెలిగించి దీప యజ్ఞములు చేయాలి. ఈ విధంగా యీ కార్యక్రమము సరసంగాను, సరళంగాను నడుస్తుంది. కార్యక్రమము పూర్తిఐన తరువాత అందరూ తమకన్న పెద్దవారి పాదాలకు ప్రణామం చేయాలి. ఆ పెద్దలు వారికి ప్రేమతో ఆశీస్సులియ్యాలి.

**3. పారివారిక సత్సంగము:–** దీనిని రోజువారిగా గాని, వారినికి ఒకసారి చేసే సత్సంగముతో జోడించి ఆచరించాలి. పరిస్థితిని బట్టి వేరుగా కూడా దీనిని నిర్వహించవచ్చును. ఈ రోజులలో సినిమాలు, టీవీలు, వివిధ విధానాలవలన నీచమైన ఆలోచనలు ముంచెత్తుతూనే ఉన్నాయి. వాటినుంచి తప్పించుకునే ఉపాయము కుటుంబసభ్యులతో సత్సంగము, ....కథలను వినిపించడము, మంచి ఉదాహరణలను తెలియజేయడము ద్వారా వారి మనసులలో మంచి ఆలోచనలను కలిగించడము, దానివలన వారికి మంచి భావాలు కలుగునట్లు చేయడము జరుగుతుంది.

**4. నిత్యము ప్రణామము, అభినందనలు:–** నిత్యము లేస్తూనేగానీ, లేదా స్నానము, పూజా కార్యక్రమములను ముగించిగానీ తనకన్న పెద్దలైన వారికందరికీ తలవంచి నమస్కరించాలి. పెద్దలు చిన్నవారిని ప్రేమతో ఆశీర్వదిస్తూ వారిద్వారా చేయబడిన మంచి పనులను మెచ్చుకోవాలి, అట్లేవారిని అటువంటి పనులను ప్రేరేపించాలి.

**5. బలివైశ్యదేవప్రక్రియ:–** ఈ యజ్ఞమునకు ఎంతో తేలికైన పద్ధతి కలదు. దానిని అందరూ సహజంగా చేయగలుగుతారు. పైగా దీని మహాత్మ్యము చాలా గొప్పది. ఈ ప్రక్రియలు వండిన అన్నములో కొంతబాగం యజ్ఞభగవానునికి సమర్పించిన తరువాతనే భోజనము చేయడంగానీ, చేయించడంగానీ జరుగుతుంది.

## అసాధారణమైన మహత్వము

"తినే అన్నాన్ని బట్టి మనస్సుంటుంది" అని ఒక నానుడి కలదు. అన్నము యొక్క స్థూలగుణాల వలన శరీర పోషణ జరుగుతుంది. అట్లాగే దానిలోనున్న సూక్ష్మబావ, సంస్కారములను పోలి మనస్సు వికసిస్తుంది. అన్నములో యజ్ఞమునకు చెందిన భావాన్ని, యజ్ఞీయ ప్రక్రియతో ఉత్తమమైన మనస్సును రూపొందించగల మంచి సంస్కారములను అందించవచ్చును.

గీతలోని 3వ అధ్యాయము 20వ శ్లోకంలో "ప్రజాపతి యజ్ఞాన్ని, ప్రజను పరస్పర సంబంధంతో సృష్టించడం జరిగింది" కావున నీవు యజ్ఞమును ఆరాధించు, అది నీకు యిష్టమైన అవసరాలను పూర్తిచేస్తుంది అని తెలుపబడింది. దీనిని బట్టి ప్రజలు తాముకోరుకున్న వికాసమును పొందడానికి యజ్ఞము యొక్క సహకారము తప్పక కావాలని గ్రహించాలి.

పరమార్థము, త్యాగము, సహకారములతో కూడిన శ్రేష్ఠకర్మను యజ్ఞమంటారు. అన్నంలో యజ్ఞానికి చెందిన సంస్కారముంటే దానిని భుజించిన వానిమనస్సు శ్రేష్ఠంగా మారుతుంది. ఆ యజ్ఞానానికి చెందిన భావాన్ని ఉపేక్షిస్తే ఆ భోజనములో కేవలము మన స్వార్థంతో కూడిన, తన సుఖానికి సంబంధించిన హీనమైన భావాలు నిండిపోతాయి. అటువంటి భావాలతో నిండిన మనస్సు, ఎప్పుడూ మంచి కర్మలయందు ఇష్టము చూపించదు. గీతాకారుడు. "యజ్ఞశేషాన్నమును బుజించేమంచి మనుషులను పాపకర్మలనుంచి ముక్తులౌతారు. ఎవరు వారి కోసమే వండుకుంటారో వాళ్ళు పాపాన్నే భిజిస్తారు. (గీతా, 3/6233)" అని తెలిపారు.

ఇందుకే పూజ్యగురుదేవులు తమ వాఙ్మయము (23/6,5)లో" ప్రతిరోజు చేసే ఉపాసనలో కేవలము గాయత్రీ జపము చేయడమే సరిపోదు. అగ్నిహోత్రము కూడా దానితో బాటు ఆచరింపబడాలి. యజ్ఞము చేయడంవలన జనసామాన్యానికి ఏ విధమైన కష్టాలు (సమయానికి సంబంధించినవి, డబ్బుఖర్చు చేసే విధానములో కలుగునవి, కఠినమైన విధానము మొదలైనవి) కలిగానా వాటిని అన్నింటిని పోగొట్టగల బలివైశ్య విధానములో కలదు. ఈ సర్వసులభ పద్ధతిని ప్రారంభించాలి." అని పేర్కొన్నారు.

## తేలికయైన విధి, విధానములు

బలివైశ్య యజ్ఞముయొక్క మహాత్మము చాలా గొప్పది. దానిని చేసేవిధానము చాలా సులభమైనది. దీనిని ఇంట్లో గృహిణులు ఎంతో సహజంగా చేయగలుగుతారు. చేసేవిధానం క్రింద పద్ధతిలో వుంటుంది.

ఇష్టపడే దేవతకు నైవేద్యం పెట్టవలెనన్న శుద్ధము, పవిత్రమైన ఉద్దేశ్యంతో భోజనమును వండాలి. చేసిన వంటలో ఉప్పుకారాలు, మసాలాలతో కూడిన పదార్థాలను వదిలి రుచిలేని కమ్మని లేక తియ్యటి పదార్థములను కొద్దిగా తీసుకుని ఒక శుద్ధమైన గిన్నెలోకి తీసుకోవాలి. దానిలో కొద్దిపాటి నెయ్యి, చెక్కర, లేదా హవనసామాగ్రిని కలిపి దానిని పెద్ద శనగ ఆకారములో 5 ఉండలు చేయాలి. కట్టెల పొయ్యిమీదవంట చేసివుంటే అందులో మాడుతున్న ఒక కట్టెపేడు ముక్కను ఒక మట్టిపాత్రలో గాని, ఒక లోహపాత్రలోగాని పెట్టాలి. తరువాత క్రింద తెలిపిన పద్ధతిలో ఐదు ఆహుతులు భావనాపూర్వకంగా ఇయ్యాలి.

గాయత్రీమంత్రమును చెప్పి మొదటి ఆహుతినియ్యాలి. తరువాత ఇదంబ్రహ్మణే, ఇదం నమమ అనాలి. రెండవ ఆహుతి అదేవిధంగా సమర్పించి ఇదం దేవేభ్యః, ఇదం నమమ అని చెప్పాలి. మూడవ ఆహుతి తరువాత ఇదం ఋషిభ్యః ఇదం నమమ అనాలి. నాలుగవ ఆహుతి తరువాత ఇదం నరేభ్యః ఇదం నమమ అనాలి. ఐదవ ఆహుతి తరువాత ఇదం భూతేభ్యః ఇదం నమమ అని చెప్పాలి.

ఐదు ఆహుతుల తరువాత అగ్నికి నాలుగు వైపులా నీటిని జల్లి హవనపాత్రను ఒక్కప్రక్కకు పెట్టాలి. ఆహుతి చేసిన అన్నము బూడిదయిన తరువాత, అగ్ని శాంతించిన తరువాత, ఆ భస్మాని తులసికోటలోగాని, లేదా ఏదైనా పవిత్రమైన స్థలంలో మొలిచిన చెట్టు వేళ్లలో గానీ జల్లాలి.

స్టౌవ్ మీదగానీ, గ్యాస్ బర్నర్మీద గాని భోజనము వండడం జరిగితే కూడా ఈ ఆహుతులు అర్పించవచ్చును. ఇనపజల్లెడవంటి దాన్ని గాస్పొయ్యి మంటమీద పెట్టిదానిలో ఆహుతులను సమర్పించవచ్చును. ఏదైనా తక్కువ పాటిలోతుగల పాత్ర పట్కార్తో పట్టుకుని గ్యాస్పొయ్యి మంటమీద పెట్టి దానిలో ఆహుతులు చేయవచ్చును. ఇందుకు గాను శాంతి కుంజ్లో ఇటువంటి ఒకరాగి పాత్ర తయారుచేయబడింది. దానిని గ్యాస్ మీదపెట్టి ఆహుతులను సమర్పించవచ్చును. ఇందుకు గాను అన్నివిధాలయిన ప్రయోగాలు చేయబడినాయి. అన్నీ మంచిఫలితాలనే యిచ్చాయి. కావున అందరూ తమకు అనుకూలమైన పద్ధతిలో ఈ కార్యక్రమము కొనసాగించవచ్చును.

## పంచమహాయజ్ఞములు

బలివైశ్యములో సమర్పింపబడే ఐదు ఆహుతులను ఐదు యజ్ఞములని పిలవడం జరిగింది. పెద్ద పెద్దయజ్ఞలను మహాయజ్ఞములనడం తగును కానీ ఈ చిన్నపాటి, తేలికగా ఆచరించదగిన వాటిని మహాయజ్ఞములని పిలవడమేమిటి? ఇది అసహజమనిపిస్తుంది. కానీ లోతుగా, ఆలోచిస్తే ఇందుకు కారణమేమిటో అర్థమవుతుంది. యజ్ఞంలో ఆచరింపబడే వివిధ కర్మలను బట్టికాక దాని వెనుకగల భావానికి ప్రాధాన్యతనీయబడింది.

పైన తెలుపబడిన ఐదు ఆహుతులు క్రమంగా బ్రహ్మ, దేవ, ఋషి, నర(మనుష్య) మరియు భూత (చిన్నజీవులు) ముల కొరకు ఇవ్వడం జరిగింది. అందుకే నీటిని వరుసగా 1. బ్రహ్మయజ్ఞము, 2. దేవయజ్ఞము, 3. ఋషియజ్ఞము, 4. నరయజ్ఞము, 5. భూతయజ్ఞములని పేర్కొనడం జరిగింది. వీటిని గురించి పూజ్య గురుదేవులు తమ వాఙ్మయము 26/6.3లో క్రింద విధంగా వ్రాశారు.

"పంచమహాయజ్ఞములలో బ్రహ్మ, దేవ, ఋష్యాదులు తెలుపబడ్డాయి. వాటి అర్థము కానీ, ఉద్దేశ్యముగాని వారిని కనబడని వ్యక్తులుగా భావించి భోజనము చేయించడము కాదు. ఆ మాటల వెనుకగల దైవీవృత్తులు, సత్ప్రవృత్తులకు అవి సంకేతాలు. వాటిని అభివృద్ధి చేయాలన్న తత్పరత మనకు ఉండాలన్న భావానికి గుర్తు.

**ఆ ఆహుతులు:**

1. బ్రహ్మయజ్ఞం అంటే అర్థము బ్రహ్మజ్ఞానము:– ఆత్మ జ్ఞానమును ప్రేరేపించుట. జీవేశ్వరులకు మధ్య నడిచే ఇచ్చి, పుచ్చుకోవడాలు.
2. దేవయజ్ఞమంటే పశువులనుంచి మనుష్యుల స్థాయికి జేరే ప్రక్రికను ముందుకు సాగించుట అని. దేవత్వానికి తగినట్లుగా గుణ, కర్మ, స్వభావాలను వికసింపజేయడము, విస్తరింపజేయడము. పవిత్రతను ఉదార స్వభావాన్ని అధికంగా పెంచుకోవడము.
3. ఋషియజ్ఞమంటే వెనుకపడినవారిని తమలో కలుపుమని వారిలో కరుణతో నిండిన జీవననీతిని, మంచి ఆశయములను పెంచుటకు తపమొనరించుట ఆశయములను పెంచుటకు తపయొనరించుట.
4. నమరయజ్ఞమునకు ప్రేరణ కలిగించేది మానవవత యొక్క గొప్పతనాన్ని కాపాడుట దానికి తగినట్లుగా వాతావరణాన్ని, సమాజవ్యవస్థను నిర్మించుట, నీతి మరియు వ్యవస్థలను పరిపాలించుటన మనలో నారాయణుని ఉత్పాదన, విశ్వమానవ శ్రేయస్సును సాధించుట.
5. భూతయజ్ఞము యొక్క ఉద్దేశ్యము సమస్తప్రాణులయందు ఆత్మీయ భావాన్ని వ్యాపింపజేయుట, ఆయాజీవులపట్ల పద్భావనతో వ్యవహరించుట, చెట్టుపుట్టలను కూడా వృద్ధి పరచుటకు ప్రయాసపడుట.

స్థూల దృష్టితో చూస్తే బలియజ్ఞమునకు గల గొప్ప మహత్మము కనబడదు. దీనిని ఆచరించడము వలన గొప్ప లాభముకానీ చేయకుంటే పెద్ద నష్టము కానీ కలుగుతుందని అనిపించదు. కానీ లోతుగా చూడగలిగితే చేసేది చిన్నదైనా దానివెనుక గొప్ప ప్రేరణ కలదన్నది కనబడుతోంది. దేవత్వము నమ్మకంలోనే సన్నిహితమై ఉంటుంది. బలివైశ్య దేవాన్ని దేవతాప్రతిమగాను, దానికి సంబంధించిన క్రియా కలాపాలను దేవతాపూజగాను భావిస్తే తప్పకుండా ఎంత విస్తృతమైన ధర్మానుష్ఠానము వలన కలిగే ఫలితము లభిస్తుందనడంలో సందేహము లేదు.

**ప్రతి ఇంటిలో యజ్ఞభగవానుని ప్రతిష్ఠాపన జరగాలి:–** మిత్రులారా! ఈ యజ్ఞము సాక్ష్యాత్తు పరమాత్మయే. మీ చేత్తో వండివడ్డించిన భోజనమును తీసుకోగల సమర్థతగల దైవమే. ఇది మీకు గొప్ప కాంతినిస్తుంది. గొప్పతనం కలిగిస్తుంది. జ్ఞానాన్నిస్తుంది. మీకు గొప్ప భవిష్యత్తు కలుగుతున్న నమ్మకము కలిగిస్తుంది. మనము వ్యాపింపచేయదలచిన, పూజింపదలచిన, జనుల మనస్సులలో ప్రతిష్ఠింపదలచినది అటువంటి యజ్ఞ భగవానుడినే మీరుకూడా ఈ విషయాన్ని విస్తారంగా ప్రచారం చేయడానికి పూనుకోండి. మీ ఇండ్లలో బలివైశ్య రూపములో ఈ యజ్ఞభగవానుని ప్రతిష్ఠించండి. సమాజములో ఈ పరంపరను వ్యాపింపచేయడానికి ప్రయత్నమును ముమ్మరం చేయండి.

*– అఖండ జ్యోతి, జులై*

**అఖిల విశ్వ గాయత్రీ పరివార్**, శాంతికుంజ్, హరిద్వార్, ఉత్తరాఖండ్ – 249 411.
ఫోన్: (01334) 260602, ఫ్యాక్స్: (01334) 260866
**గాయత్రీ చేతనా కేంద్రము**, అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట, హైద్రాబాద్ – 500 018.
ఫోన్ : 040–23700722